క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

గుడ్లూరు: మండలంలోని అమ్మవారిపాలెంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 7.30 గంటలకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, మండలంలోని అన్ని శాఖల అధికారులు.సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఇఫ్తార్ విందులో చైర్మన్ గఫార్


ఇఫ్తార్‌లో చైర్మన్ గఫార్, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: పట్టణంలోని చింతలపాలెంలో ముస్లిం సోదరులిచ్చిన ఇఫ్తార్ విందులో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు నక్కా రామకృష్ణా, రామనబోయిన ప్రశాంతి శ్రీనులు పాల్గొన్నారు. పఠాన్ షరీఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థన(దువా) చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాపసాని కృష్ణారెడ్డి, నల్లబాల రత్తమ్మ, రసూల్, ఖాశింవలి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సీతారాముల కల్యాణం


నేత్రపర్వంగా కల్యాణోత్సవం

లింగసముద్రం: మండలంలోని తిమ్మారెడ్డిపాలెంలో సీతారాముల కల్యాణం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంపై స్వామి వార్లను ఉంచి వేదమంత్రాల నడుమ స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం స్వామివార్లతో ఊరేగింపుగా గ్రామోత్సవం సాగింది.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో చైర్మన్ గఫార్, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్‌లు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వార్డులో ప్రజల ఫిర్యాదులపై, పారిశుద్య చర్యలపై తక్షణం స్పందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక నాయకులు రఫీ, కమాల్‌వలి, రబ్బాని, సాదిక్ మేస్త్రీ, రసూల్, చాందు, వలి, వలంటీర్లు జానీ బేగం, ఆరీఫ్, మస్తాన్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి


రంగారావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పామూరు: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి విద్యనభ్యసించాలని సరస్వతి శిశుమందిర్ ప్రాథమికోన్నతపాఠశాల ఫౌండర్ డాక్టర్ రామినేని రంగారావు, ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు యేల్చూరి బాలకొండలరావు అన్నారు. స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాల 7వ వార్షికోత్సవం ఆదివారం పాఠశాల హెచ్‌ఎం సీహెచ్. సౌజన్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను విద్యతో పాటు క్రీడల్లోకూడా రాణించేలా చూడాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా ఫౌండర్ రంగారావును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ కొట్టే వెంకటేశ్వరరావు, దరిశి సత్యనారాయణ, వరదా ఓబులేసు, డాక్టర్ పోతురాజు శ్రీనాథ్, డాక్టర్ కోటపాటి కార్తీక్, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ కొట్టే సురేష్, డాక్టర్ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మకు పొంగళ్లు



కామేపల్లి(కొండపి): జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో పోలేరమ్మతల్లిని ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారిని పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు ఆలయ ఆవరణలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు


కట్టకిందపల్లెలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నేతలు


కందుకూరు 12వ వార్డులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం

పామూరు: అర్హతే ప్రామాణికంగా ఇంటింటా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు ఏవిధంగా పథకాలను పేదలకు అందకుండా చేశాయో వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. పథకాలన్నీ నేరుగా మాకు అందుతున్నాయని, వచ్చే ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉండి రుణంతీర్చుకుంటామన్నారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యూత్ మండల అధ్యక్షుడు కందుల శ్రీను, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, షేక్.అబ్దుల్, పోలినేని శ్రీను, దారపనేని కొండబాబు, చెనికల శ్రీను, మలినేని శ్రీను, శ్రీరాం శ్రీనివాసులు, చాల్లా శివయ్య, మితికాల నారాయణ, షేక్.నాయబ, యాటా రాఘవేంద్ర పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఆదివారం లింగంగుంట్ల పంచాయతీలో రక్షణాపురం, లింగుంగుంట్ల గ్రామాల్లో గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాం, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరుతూ ఇంటింటికీ జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలా బెంజీ, మత్తయ్య, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లూరు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఉత్సాహంగా ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు వివరిస్తూ గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడాలను వివరిస్తూ ప్రజల ఆమోదంతో స్టిక్కర్లు అంటిస్తున్నారు. గుడ్లూరులోని ఎస్టీ కాలనీలో జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, మండల కన్వీనర్ కాపులూరి క్రిష్ణయాదవ్, జేసీఎస్ కన్వీనర్ గాజుల కిషోర్, సర్పంచ్ శంకర్, చిట్టేల రవీంద్ర, మీడియా అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు రషీద్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వీసీపల్లి: మండలంలోని దివాకరపురం, గుదేవారిపాలెం గ్రామాల్లో సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం వారి ప్రజల ఇష్టానుసారం వారి ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను అంటించారు. కార్యక్రమంలో శీలం చినకోటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందుకూరు: సంక్షేమ పథకాల ప్రయోజనాలు, లబ్ధిని వివరించేందుకు చేపట్టిన జగనన్నే మా భవిష్యత్, నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమం పట్టణంలో ఉత్సాహంగా సాగుతోంది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నేతలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల రూపంలో చేస్తున్న మేలు వివరిస్తున్నారు. పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. పేదలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 12వ వార్డు నాయకుడు పిడికిటి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, రావులకొల్లు బ్రహ్మానందం, గణేశం గంగిరెడ్డి, తానికొండ శ్రీను, రహీం పాల్గొన్నారు. కనిగిరి రూరల్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని పలు వార్డులో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. 13వ వార్డులో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నామన్నారు. చైర్మన్ గఫార్, కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గృహ సారథులు ఎస్‌డీ కమాల్‌వలి, చాందు, ఎస్‌కే రఫీ, నూర్, నాగరాజు, వలి, స్థానిక నాయకులు సాదిక్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు. 7వ వార్డులో జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, కౌన్సిలర్ తమ్మినేని సుజాత, సచివాలయ కన్వీర్లు, గృహ సారథులు ఇంటింటికీ తిరిగారు. 5వ వార్డులో కౌన్సిలర్ దేవరాజ్, బొట్టు శ్రీను, 16వ వార్డులో కౌన్సిలర్ పులి విజయలక్ష్మీ, పులి శ్రీను, కిషోర్‌రెడ్డిలు, 4వ వార్డులోని చింతల పాలెంలో కౌన్సిలర్ నక్కా రామకృష్ణా, కన్వీనర్ నల్లబాల రత్తమ్మ, పాపసాని కృష్ణారెడ్డి, 9వ వార్డులో కన్వీనర్ నాగూర్‌వలి, డాక్టర్ రసూల్, రహిమాన్, నాగూర్‌బీ, 19వ వార్డులో కన్వీనర్ ఖాజామొహిద్దీన్, ప్యారీజాన్, ఖాజా, మన్సూర్‌లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు.

పీసీపల్లి(సీఎస్‌పురం): ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, కోవిలంపాడు సర్పంచ్ ఖాదర్‌బుజ్జి అన్నారు. మండల పరిధిలోని ఏకునాంపురం, కోవిలంపాడులో జగనన్నే మా భవిష్యత్..జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరాతీశారు. అనంతరం కుటుంబసభ్యుల అంగీకారంతో ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు ఆటిలయ్య, మాజీ సర్పంచ్ పులిమి ఆదినారాయణ, ఎంపీపీ ముడమంచు వెంకటేశ్వర్లు యాదవ్, బలబద్రజాన్, కోను రాజశేఖర్ రెడ్డి, గృహసారథులు పాల్గొన్నారు.


టంగుటూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వరికూటి అశోక్‌బాబు, చింతపల్లి హరిబాబు

జగనన్న పాలనపై ప్రజల్లో ఆనందం

టంగుటూరు: 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. టంగుటూరు 2వ సచివాలయం పరిధిలోని అంబేడ్కర్ నగర్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వరికూటి పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. ప్రజల అనుమతితో ఇంటికి, ఫోన్‌కు స్టిక్కర్లు అంటించారు. వరికూటి మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల కాలంలో సీఎం జగనన్న పాలనను చూసిన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరి గుండెల్లో సీఎం జగనన్నకు సుస్థిర స్థానం ఉందని, గడప గడపకు వెళ్తుంటే సాదరంగా ఆహ్వానం పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, సచివాలయ కన్వీనర్ కసుకుర్తి శ్రీనివాసరావు, దేవరపల్లి అమరావతి, దుగ్గిరాల పేర్రాజు, దేవరపల్లి చంద్ర, గృహసారథులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో ఆదివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. బింగినపల్లి పంచాయతీలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పాకల పోతయ్యగారి పట్టపుపాలెంలో మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పొన్నలూరు: రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. చెరుకూరు సచివాలయం పరిధిలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించి గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, నాయకులు గొర్రెపాటి మహేష్, కుంకు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మండలంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. అమ్మపాలెం పంచాయతీ బంగరక్కపాలెంలో సర్పంచ్ చెన్నబోయిన ఓబులు కొండయ్య, సచివాలయం కన్వీనర్ వరికూటి సంజీవ్ రెడ్డి, పాఠశాల చైర్మన్ కేసంరెడ్డి నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు.

లింగసముద్రం: ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని మండల జేసీఎస్ కో ఆర్డినేటర్ వరికూటి కృష్ణారెడ్డి అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి లింగసముద్రం, విశ్వనాథపురం, ఎర్రారెడ్డిపాలెం, ముత్యాలపాడు, పెదపవని, చినపవని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించారు.


లింగంగుంట్లలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటిస్తున్న నేతలు


గుడ్లూరు ఎస్టీ కాలనీలో పాల్గొన్న నేతలు


పీసీపల్లి: ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న గృహసారథులు


కనిగిరి 13వ వార్డులో చైర్మన్, కౌన్సిలర్లు, గృహ సారథులు


సీఎస్‌రం: సంక్షేమ పథకాలను వివరిస్తున్న నేతలు


లింగసముద్రం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో నేతలు


బింగినపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి రశీదు ఇస్తున్న వైస్ ఎంపీపీ రవికుమార్‌రెడ్డి


చెరుకూరులో కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జగనన్నతోనే పేదల జీవితాల్లో వెలుగు

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు


విద్యుత్ ప్రభపై మాట్లాడుతున్న ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

మర్రిపూడి: బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. శనివారం రాత్రి మండలంలోని నిర్మాపురం రెవెన్యూ పరిధిలో అభయ ఆంజనేయస్వామి తిరునాళ్ల సందర్భంగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్‌పై ఆయన మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించడమే కాకుండా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలు అభివృద్ధి చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు పాలనను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో జన్మభూమి, నీరు-చెట్టుపేర్లతో రాష్ట్ర ప్రజల సొమ్ము దోచుకున్నారని, పచ్చచొక్కాలకు తప్ప ఏ ఒక్కరికీ మేలు జరగలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పేదలందరికీ న్యాయం జరిగిందని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యకర్తలు సైనికుల్లా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బోగస ముద్రం విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ కె.భాస్కర్, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, జేఏసీ కన్వీనర్ పూనూరి సంజీవరెడ్డి, రమణారెడ్డి, ఎం.శ్రీనివాసులు, ఆకుల గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంగమ్మతల్లి తిరునాళ్ల


మంగమ్మపల్లి పాపిరెడ్డిపల్లి గ్రామస్తులు ఏర్పాటు చేసిన కుంకుమ బండ్లు


రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరు సత్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న నేతలు

హనుమంతునిపాడు: మండలంలోని నందనవనం పంచాయతీ పరిధి మంగమ్మపల్లిలో వెలసిన మంగమ్మ తల్లి తిరునాళ్ల ఆదివారం వైభవంగా నిర్వహించారు. పాపిరెడ్డిపల్లి, మంగమ్మపల్లి, కొత్తూరు, నందనవనంలో మంగమ్మపల్లి గ్రామాల వారు మంగమ్మ గరటయ్య స్వామికి కుంకుమ బండ్లు ఏర్పాటు చేసి గ్రామాల నుంచి మేళతాళాల నడుమ సంబరాలు చేసుకుంటూ ఆలయానికి వచ్చాయి. మంగమ్మ తల్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మంగమ్మతల్లికి ప్రత్యే పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం ఏర్పాటు చేశారు. రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి మంగమ్మతల్లికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అదే విధంగా మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసలరెడ్డి, యూత్ అధ్యక్షులు భవనం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంఘ అధ్యక్షుడు గాండ్లపర్తి ఆదినాయణరెడ్డి. కనిగిరి సీఐ శివరామక్రిష్ణారెడ్డి, ఎస్సై జి. క్రిష్ణపావని,ముసలయ్య, బంకా నరిసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

పామూరు: ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీఎస్‌పురం రోడ్డులోని తెలుగుబాప్టిస్టు చర్చిలో రెవరెండ్ ఆర్. జోసఫ్ దైవ సందేశం వినిపించారు. మానవాళి పాపాలను తన పరిశుద్ధ రక్తంతో కడిగి వారిని పరిశుద్ధులను చేసేందుకు క్రీస్తు లోకానికి వచ్చాడన్నారు. మానవాణి క్రీస్తు మార్గాన్ని అనుసరించి సన్మార్గంలో ఉండాలన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆర్సీఎం చర్చిలో దైవ సందేశం వినిపించగా క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలో ఆర్సీయం, బాప్టిస్టు, పెంతు కోస్తు, లూథరిన్, షారోన్ తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గుడ్లూరు: ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుడ్లూరు, చెంచిరెడ్డిపాలెం, కొత్తపేట, అమ్మవారిపాలెం, అడవిరాజుపాలెం, చెమిడిదిపాడు, మోచర్ల తదితర గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్లు దైవ సందేశం వినిపించారు. ఏసుప్రభువు శిలువ వేయబడి మరణించిన తరువాత తిరిగి మూడో రోజున లేచి వచ్చిన రోజును క్రైస్తవులు పవిత్ర పునరుద్ధాన దినంగా జరుపుకుంటారని వివరించారు.

వెలిగండ్ల: యేసుక్రీస్తు లోకరక్షకుడని, పాపులను రక్షించేందుకు శిలువపై తన పవిత్రమైన రక్తాన్ని చిందించి మృతి చెంది మూడో రోజు పునరుర్థానుడైనాడని పాస్టర్లు దైవ సందేశం అందించారు. మండలంలోని వెలిగండ్ల, కంకణంపాడు, మొగళ్లూరు, గోకులం, రామగోపాలపురం, పి రాళ్లపల్లి, గుడిపాటిపల్లి, వెదుళ్లచెరువు, ఇమ్మడిచెరువు, మోటుపల్లి, నాగులవరం, పూలికుంట్ల, మరపగుంట్ల, నాగిరెడ్డిపల్లి, కొట్టాలపల్లి గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఆయా చర్చిల్లో పాస్టర్లు ఈస్టర్ పండుగ గురించి వివరించారు. ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగను జరుపుకున్నారు.

కొండపి/టంగుటూరు: ఈస్టర్ వేడుకలను కొండపి, టంగుటూరు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. దాసిరెడ్డిపాలెంలోని చర్చితోపాటు టంగుటూరు ట్రంకు రోడ్డులోని న్యూలైఫ్ చర్చి, నూతన ఎరూషలేము చర్చిల్లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.

నేడు ఎడ్లూరుపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడులో సోమవారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ వలంటీర్లు, మండల, గ్రామస్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని చంద్రబాబు నాయుడు కాలనీ సమీపంలో జామాయిల్ తోటలో పేకాట కేంద్రంపై ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా ఆదివారం సాయంత్రం తన సిబ్బందితో దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.5,700 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై తెలిపారు.

జామాయిల్ తోట దగ్ధం

సింగరాయకొండ: జామాయిల్ తోట ప్రమాదవశాత్తు తగలబడిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరుగుమల్లి మండలం నందనవనం పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు.. స్వర్ణ పద్మావతికి చెందిన జామాయిల్ తోటకు మంటలు అంటుకోగా టంగుటూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లినట్లు అగ్నిమాపక కేంద్రం అధికారి ఎ.రమణారెడ్డి తెలిపారు.